సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...
మంగళవారం 10, సెప్టెంబర్ 2024 8 పేజీలు




# పేదలకు ఏకష్టం వచ్చినా ఆదుకుంటాం




3లో




# జ్వరాలతో అల్లాడుతున్న జనం

- రోజుకు 1000 దాటుతున్న ఇన్ పేషెంట్లు
- అధికంగా వైరల్ జ్వరాలలో అల్లాడుతున్న రోగులు

పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్) - ఒకపక్క ఎడ తెగని వర్షాలు ఇంటి చుట్టూ దు ర్గంధ భరిత వాతావరణం... మరో పక్క ఇంటిలో ఎవరినీ వదలని జ్వరాలతో ప్రజలు అల్లాడుతు న్నారు. పారిశ్రామిక ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వం చలో రోగాలు మోత మోగిస్తున్నా యి. ఏ ఇంట చూసినా జ్వరాల తో ఇబ్బందులు పడుతున్న ప్రజ లు వైద్యశాలలకు పరుగులు తీ స్తున్నారు. పట్టణంలోని కమ్యూని టీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సీ) లో రోజుకు 1000 పైచిలుకు ఓపీలు నమోదవుతున్నాయంటే పరిస్థి తిని అర్థం చేసుకోవచ్చు. పట్టణం తోపాటు చుట్టుపక్కల గల గ్రామా లను సైతం రోగులు వైద్యశాలకు వస్తుండడంతో ఇన్ పేషెంట్ల సం ఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. దీంతో ఓపి నమోదు చేయించుకు నేందుకు రోగులు వేచి చూడాల్సి వస్తుంది.

2వ పేజీలో...



## సింగరేణికి చెల్లించాల్సిన రూ.33 వేల కోట్లు బకాయిలు వెంటనే చెల్లించాలి

- సంస్థ లాభాల ప్రకటించి కార్మికులకు బోనస్‌ను వెంటనే చెల్లించాలి
- కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు
- ఎబికెఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవనాయక్

8వ పేజీలో...



## మేడికుంట చెరువుకు గండి

- అప్రమత్తమైన మండల అధికార యంత్రాంగం
- చెరువు గండిని పరిశీలించిన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్
- గ్రామ యువకులు, జెసిబి సహాయంతో గండి పూడ్చివేత

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని గుండెపుడి గ్రామం మేడికుంట చెరువుకు గండి పడింది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భారీగా వరద నీరు చేరి మండలంలోని చెరువులు అలుగు పడి పొంగుతున్నాయి.



2వ పేజీలో...



## అత్యంత ప్రమాదకరంగా రహదారిపై భారీ గొయ్యి

### ఒక్క రోజులోనే ఐదు ప్రమాదాలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : జాతీయ రహదారిపై భారీ గొయ్యి ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా మారింది. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనదారులకు పలుచోట్ల ప్రమాదకరంగా మారాయి. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామం సోమ్లా నాయక్ తండ వద్ద జాతీయ రహదారి మధ్యలో రెండు అడుగుల లోతుతో మేర భారీ గొయ్యి ఏర్పడింది. జాతీయ రహదారి కావడంతో భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు వేగంగా రావడం సహజం. రహదారిపై ఏర్పడ్డ గొయ్యిలో నీరు నిలిచి భారీ గొయ్యి ఉన్నదన్న అంచనా వేయలేక నేరుగా వాహనదారులు గోతిలో పడి గాయాలైన పలు సంఘటనలు సంభవించాయి.

2వ పేజీలో...

# అత్యంత ప్రమాదకరంగా రహదారిపై భారీ గొయ్యి



మొదటి పేజీ తరువాయి

ప్రమాద సూచిక లేకపోవడంతో గడిచిన రెండు రెండు కార్లు, ఐదు ద్విచక్ర వాహనాలు గోతిలో పడి వాహనదారులకు తీవ్ర గాయాలయ్యాయి. రెండు కార్లు గోతిలో పడిన వెంటనే కార్ల రెండు టైర్లు పగిలిపోవడం, డిస్కు డ్యామేజ్ అవ్వడం గొయ్యి వలన కలిగే ప్రమాద తీవ్రత అర్థమవుతుంది. ఒక్కసారిగా అడుగుల ఐదు అడుగుల వెడల్పుతో రెండు అడుగుల లోతు గొయ్యిలో వాహనాలు పడిపోవడంతో వాహనాలు ధ్వంసం అవ్వడమే కాకుండా వాహన చోదకులకు తీవ్ర గాయాలు అవుతున్నాయని స్థానికులు, ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరంగా మారిన గొయ్యికి మనమత్తులు చేపట్టి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.



# జ్వరాలతో అల్లాడుతున్న జనం







మొదటి పేజీ తరువాయి

రోగులకు సరిపడా అవ సరమైన మందులు కూడా లేక పోవడంతో బయట మెడికల్ షా పుల్లోనూ రోగులు కొనుగోలు చేసి వాడుకుంటున్న పరిస్థితి నెలకొంది. లక్ష పైచిలుకు జనాభా గలిగిన పాల్వంచకు వంద పడకల వైద్య శాల అవసరం ఉన్నా సమీపం లోనే కొత్తగూడెంలో 100 పడకల వైద్యశాల, మెడికల్ కళాశాల ఉం డడంతో 100 పడకల వైద్యశాల ఏర్పాటుకు జాప్యం ఏర్పడుతోంది. వైద్య విధాన పరిషత్ మంత్రి గా వనమా వెంకటేశ్వరరావు పని చేసిన కాలంలో రూ 5 కోట్లతో ద శాబ్దం క్రితమే వైద్యశాల నిర్మించ గా ప్రస్తుత జనాభా కు ఆ వైద్యశా ల సరిపోతుంది. భవిష్యత్తులో జ నాభా మరింతగా పెరిగే అవకా శం ఉండటంతో వైద్యశాలను విస్తరించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రయ త్నిస్తున్నారు. అయితే భద్రాచలం జాతీయ రహదారి పక్కనే పా ల్వంచ ప్రధాన వైద్యశాల ఉండ డంతో యాక్సిడెంట్ కేసులు, పా యిజన్ కేసులు అధికంగా ఈ వై ద్యశాలకు వస్తుంటాయి. వైద్య శాలలో అన్ని వ్యాధులకు సంబం ధించిన వైద్యులు లేకపోవడంతో రోగులు కొత్తగూడెం వైద్యశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతుం ది. వైద్యశాల ఆవరణలోనే వై ద్యులు ఉండాలనే నిబంధన ఎ ప్పటినుంచో ఉన్న పాల్వంచ వై ద్యశాలలో రోగులకు అవసర మైన క్వార్టర్ల నిర్మాణం జరగలే దు. వైద్యశాల స్థలాన్ని సమీకృత మార్కెట్ కు కేటాయించడంతో వై ద్యశాలకు స్థల సమస్య ఏర్పడిం ది. వైద్యశాలకు పరిధికి మించి రోగులు వస్తుండడంతో వైద్యులు సైతం చేతులెత్తేస్తున్న పరిస్థితి ఏర్పడుతుంది. గడచిన పది రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో రోగులు వైద్య శాలలోనే ఇన్ పేషేంట్లు గా ఉం డాల్సి వస్తుంది.వైద్యశాఖ అధికా రులు ఇప్పటికైనా రోగులకు సరి పడినన్ని మందులను అందుబా టులో ఉంచడంతోపాటు అన్ని రకాల రోగాలకు సంబంధించిన వైద్యులను సమకూర్చాలని ప్రజల కోరుతున్నారు.

# మేడికుంట చెరువుకు గండి

మొదటి పేజీ తరువాయి



గుండెపుడి మేడికుంట చెరువుకు గండి పడి చెరువులోని నీరంతా వృధాగా పోతుండడంతో గమనించిన గ్రామ రైతులు మండల అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికార యంత్రాంగం హుటాహుటిన చెరువు వద్దకు చేరుకొని పరిస్థితిని గమనించారు. జూలూరుపాడు ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ కు మేడికుంట చెరువు కట్ట కోతకు గురైన సమాచారాన్ని ఇచ్చారు. సమాచారం తెలిసిన డిఎస్పి అబ్దుల్ రెహమాన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి చెరువు వద్దకు వెళ్లి గండి పూడ్చివేత పనులను పర్యవేక్షించారు. మేడికుంట చెరువు కట్ట స్వల్పంగా కోతకు గురవడంతో గ్రామపెద్దలు, యువకులు మట్టిని బస్తాలలో నింపి గండి పడిన ప్రదేశానికి అడ్డుగా ఉంచారు. అనంతరం జెసిబి సహాయంతో లారీల్లో మట్టిని తరలించి చెరువుకు కట్టగా పోశారు. సుమారు 4 గంటలు శ్రమించి చెరువు కట్ట గండిని పూడ్చివేశారు. స్వల్పంగా చెరువు కట్ట గండి పడి కోతకు గురవ్వడం గమనించి ముందస్తు చర్యలు తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, తహాశీల్దార్ స్వాతి బిందు, ఇరిగేషన్ శాఖ డిఈ కిషోర్, ఎంపీఓ తులసీరామ్, ఆర్ ఐ తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# మద్దిశెట్టి వెంకటేశ్వరావుకు సర్వేపల్లి అవార్డు ప్రధానం

## విశ్రాంత ఉపాధ్యాయున్ని సన్మానించిన శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) :** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక కరీంనగర్ వారు సన్మానించారు.వివిధ రంగాల్లో తమ ప్రతిభా పాటవాలు చూపి నిష్ణాతులైన ఉద్దండుల సమక్షంలో కరీంనగర్ వేదికగా మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు,మాజీ ఎంఈఓ డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు ను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.దింతో మద్దిశెట్టి అవార్డుల సరసన మరో మణిహారం చేరింది.జాతీయ స్థాయి 2024 విశిష్ట ప్రజ్ఞా పురస్కార వేడుకలో వెంకటేశ్వరావు చేతికి స్వర్ణ కంకణం తొడిగి,బంగారు పతకం అందించారు.ఈ అవార్డు ప్రధానం చేయడం పట్ల మండల ప్రజలు, రాజకీయ ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# మావోయిస్టుల బంద్‌తో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేసిన సి.ఐ. అశోక్ రెడ్డి.



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలో మొండికుంట ప్రధానకూడలిలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేసిన అశ్వాపురం సిఐ గూడ అశోక్‌రెడ్డి, కరకగూడెం మండలంలోని రఘునాథపాలెం ఎన్‌కౌంటర్‌కు నిరసనగా నేడు మావోయిస్టు పార్టీ జిల్లా బంద్‌కు పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో మారుమూల ఏజెన్సీ ప్రాంతాల గ్రామాల ప్రజలు అనుక్షణం భయం భయంగా బతుకుతున్నారురని వాహనాల తనిఖీలలో భాగంగా ఎవరైనా అనుమానంగా కనిపించినట్లయితే వారిని అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. గత వారం రోజులు క్రితం జరిగిన ఎన్కౌంటర్లో ఆరుగురు మావోయిస్టు మృతి చెందారు. ఆరోజు ఏజెన్సీ ప్రాంతాలు తుపాకుల మూతతో మారుమోగిపోయాయి. అది జరిగి వారం కూడా తిరగ ముందుకు మావోయిస్టులు బందు పిలుపు ఇవ్వడంతో అప్రమత్తమైన పోలీసులు గత రెండు రోజుల నుంచి అడవులను మారుమూల గ్రామాలను గ్రేహౌండ్స్ బలగాలు స్థానిక పోలీసులతో కలిసి జల్లెడబడుతున్నారు. ఏ క్షణం ఏం జరుగుద్దోని ఆందోళనలో గిరిజనులు భయం గుప్పెట్లో కాలమెల్లదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోడిపుంజుల వాగు వరద ఉద్రితిని పరిశీలించిన ఎమ్మెల్యేపాయం



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో సుమతి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని కోడిపుంజుల వాగు వరద ఉద్రితను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. కోడిపుంజుల వాగు ఉధృత వలన నష్టపోయిన పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఏకష్టం వచ్చినా ఆదుకుంటాం




- వరద బాధితుల కష్టాలు తీరేవరకు వెన్నంటే ఉంటాం
- ముంపుసమస్య శాశ్వతపరిస్కారంకోసం కార్యాచరణ
- ఎమ్మెల్యే కూనంనేని సూచనమేరకు సాయం అందిస్తున్నాం
- స్వచ్ఛంద సేవాసంస్థలు, దాతలు సేవాదృకపడంతో స్పందించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- ఉలవనూర్ కిన్నెరసాని ముంపుబాధితులకు సీపీఐ ఆధ్వర్యంలో వితరణ
- రూ.2లక్షల విలువచేసే నిత్యావసరాలు పంపిణీ చేసిన నేతలు

**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-** పేదలకు ఏ కష్టం వచ్చినా సిపిఐగా ఆదుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాల్లో 60 కుటుంబాలు వరద వంపుకు గురికాగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనలతో రూ 2లక్షల విలువ చేసే నిత్యవసర వస్తువులు దుస్తులు సిపిఐ ఆధ్వర్యంలో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాలలో బాధితులకు సోమవారం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలు తీరేంతవరకు వెన్నంటే ఉంటామని ప్రజలకు భరోసా కల్పించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించారని అతి త్వరలో భద్రత పనులు మొదలవుతాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాల్లో వరదలు కారణంగా 60 కుటుంబాలు సర్వం కోల్పోయారని వారిని ఆదుకోవటానికి స్వచ్ఛంద సేవాసంస్థలు, దాతలు సేవా దృకృథంతో స్పందించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, వి పద్మజ, నాయకులు ముత్యాల కిరణ్ కుమార్, శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, వేములపల్లి శ్రీను, వైస్ గిరి, ఉప్పుశెట్టి రాకేష్, బుక్య విజయ్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, సత్యనారయణ, అప్పారావు, ఖాసీం, పురుషోత్తం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.






## వైద్య సహాయం అందించి ప్రాణాలు నిలబెట్టిన డాక్టర్ రామకృష్ణ సేవలు అభినందనీయం

### పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కోమగిరి వెంకటేశ్వర్లు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక ఏరియా హాస్పిటల్ భద్రాచలం నందు అనారోగ్యంతో బాధపడుతున్న మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకలలతకు వైద్య సేవలు అందించి ఆపరేషన్ ద్వారా ప్రాణదానం చేసిన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రామకృష్ణ సేవల అభినందనీయమని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కోమగిరి వెంకటేశ్వర్లు, అప్పన దాసు బాబు లు అన్నారు. సోమవారం ఆదర్శ నగర్ కాలనీ లో మేకల లతను ఇంటి వద్ద పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు పరామర్శించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ప్రతి కార్యక్రమంలో తన వంతు బాధ్యతగా తమ సంస్థద్వారా సహాయ సహకారాలు అందించామని, ఆమె అనారోగ్యానికి గురి కావటం వలన బాధాకరమని, ప్రజా ఉద్యమ నేతప్రజా ఉద్యమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహాజన మహిళా ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ ప్రజల ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై స్పందించే వారని, మేకల లత త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, భూక్య కిషన్,ఈశ్వర్ రెడ్డి, కోట ప్రభాకర్, కొమ్మ గిరి నిహాల్,తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్ల గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

### డ్రైడే కార్యక్రమాన్ని గ్రామస్తులు పకడ్బందీగా నిర్వహించాలి

### ఎర్రగుంట ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని దామరచర్ల గ్రామంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అందులో జ్వర పీడితులను గుర్తించి వారి నుంచి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ పంపించారు. అనంతరం గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు, వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్లలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. నేడు వ్యాపించే జ్వరాలు దోమల ద్వారానే వస్తున్నాయని దోమలను పూర్తిగా నిర్మూలించడం ద్వారా డెంగ్యూ, మలేరియా, జ్వరాలను నిర్మూలించగలమన్నారు. ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే ఎర్రగుంట ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, ఎం.ఎల్.హెచచ.పి హారిక, ఆరోగ్య కార్యకర్త నాగ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ రాందాస్ , ఆశా కార్యకర్తలు వెంకటలక్ష్మి, నారాయణమ్మ, బ్రీడింగ్ చెక్కర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లా సన్మాన,ఆహ్వాన కమిటీ వైస్ చైర్మన్‌గా మిరియాల



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ మృదంగ విద్వాంసులు పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు- ఎల్లా త్రిమూర్తులమ్మ దంపతుల సహస్ర చంద్ర దర్శన మహోత్సవం సందర్భంగా ఈనెల 14న హైదరాబాదులోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో శ్రీ వాణి గిరిజ సంగీత నాటక కళా సమితి ఆధ్వర్యంలో జరగనున్న వేడుకకు సన్మాన ఆహ్వాన కమిటీ వైస్ చైర్మన్ గా ఇల్లందుకు చెందిన మున్నూరు కాపు సంఘ రాష్ట్ర నాయకుడు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 హెచ్ రీజినల్ చైర్ పర్సన్ వివిఎన్. మిరియాల చంద్రమోహన్- మిరియాల వినయ లతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరుకానున్నట్లు తెలిపారు. భట్టుపల్లి కవి సోదరులు ప్రతికంఠం వెంకటరామరాజు, ప్రతికంఠం శ్యామరాజు, కర్ణాటక గాత్ర సంగీత సార్వభౌములు సుశర్ల శివరామ్, పౌరాణిక పద్య నాటక సంగీత సవ్యసాచి దేవరకొండ వెంకట పాండురంగారావుల సభామండపం, హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఎల్లా వెంకటేశ్వరరావు, ఎల్లా త్రిమూర్తులమ్మలకు విశ్వవిఖ్యాత మృదంగా సార్వభౌమ బిరుదు ప్రధానం, పద్మశ్రీ చిత్తూరు వి. నాగయ్య, పద్మభూషణ్ డా. పి. భానుమతి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డా. ఎన్టీ రామారావు, అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, నటసింధు కౌస్తుభమణి శోభన్ బాబు లకు సంయుక్త పురస్కార ప్రధానం, స్వర్ణ కంకణంతో ఘన సన్మానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ సభాపతి, రాష్ట్ర మంత్రులు, యంపిలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### మండలంలో క్యాంపెరింగ్- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరావు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** గిరిజన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న గిరిజనేతర ఉపాధ్యాయులకు సొంత ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరావు కోరారు. సోమవారం ఆయన మండలంలో పర్యటించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న గిరిజనేతర ఉపాధ్యాయులకు సొంత ఇల్లు లేకపోవడంతో బ్యాంకు రుణాలు మంజూరు గాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన డిఏ లను వెంటనే విడుదల చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలను పటిష్ట పరచాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు జి జయకర్, ఉపాధ్యాయులు జి శంకర్ మహదేవన్, సంజీవరావు, బి వెంకటేశ్వరావు, జయరాం, ధారావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, అదేవిధంగా పినపాక నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని ఈ వర్ష ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారు. అత్యధికంగా వర్షపాతం నమోదు కావడంతో వాగులు, వంకలు,గోదావరి, వరద వచ్చే అవకాశం ఉందని ప్రజలు గమనించి రాకపోకలు, సాగించవద్దని సూచించారు. ముఖ్యంగా చేపల వేటకు వెళ్లవద్దని,అత్యవసరమైతే తప్ప బయటికి రావాలి కానీ, అనవసరంగా బయటకు అనవసరంగా రావద్దని ఆయన సూచించారు.వర్షాలకు గ్రామాలలో వరదలు సంభవిస్తే సంబంధిత అధికారులు ఆ గ్రామ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, వరద ముంపు ప్రాంతాలను గుర్తించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తుందని తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, వరద ఉధృతిని అంచనా వేస్తూ అధికారులకు సమాచారం ఇవ్వాలని ముంపు ప్రాంతాల్లోకి వరదలు సంభవిస్తే ,వెంటనే ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలిరావలని ఆయన తెలియజేశారు.

# కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకం

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ యాసకు కాళోజీ నారాయణరావు చేసిన సేవలు కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా పనిచేశారని, రెండేండ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా కొనసాగారని అన్నారు. కాళోజీ 'ఆంధ్ర సారస్వత పరిషత్' వ్యవస్థాపక సభ్యుడుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడుగాను పనిచేశారని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగానూ, గ్లోసరీ కమిటీ సభ్యుడిగానూ ఉన్నారని చెప్పారు.ప్రజాపక్షంగా నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పరిపాలన అధికారి గన్యా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, డి సి ఓ సయ్యద్ హుర్షీద్, ఉప కోశాధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించిన డిపిఓ



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** వర్షాకాలం దృశ్య గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి చంద్రమౌళి సూచించారు. సోమవారం మండలంలోని అబ్బుగూడెం, గుంపెన, పెంట్లం గ్రామపంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. పరిసరాల పరిశు భ్రత, దోమల నివారణ, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ రాజ్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో జరిగే శానిటేషన్ పై మండల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతీరాజ్ అధికారి సబ్బా, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి ఉత్సవాలు నిర్వహించిన వ్యవసాయాధికారులు



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లాల్‌చంద్ అధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. సహాయ సంచాలకులు లాల్ చంద్ రైతులు కాళోజీ కి ఘననివాళి అర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సతీష్ ఏఈఓలు యశ్వంత్, సందీప్, ప్రవీణ్ రైతులు హాతీరాం, రమేష్, వేంకటేశ్వర్లు, లూయిస్ ఫిలోమన్, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంఘం ప్రతినిధులు సదస్సుకు హాజరైన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి

## జాతీయ 16వ ఆర్థిక సంఘానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చిన చైర్మన్



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** రాష్ట్ర రాజధానిలోని ప్రజా భవన్‌లో సోమవారం నిర్వహించిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధుల సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సంఘ ప్రతినిధుల సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఐదుగురు మేయర్లు, 10 మంది మున్సిపల్ చైర్మన్లకు మాత్రమే ఆహ్వానం అందినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పదవ ఆర్థిక సంఘ చైర్మన్ అరవింద్ పంగారియ, ఆర్థిక సంఘ ఫైనాన్స్ సభ్యులు సిడి ఎం కమిషనర్ వీపి గౌతమ్, జిహెచ్ఎంసి కమిషనర్, హైడ్రా కమిషనర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ఉద్దేశించి ఫైనాన్స్ సభ్యులు మాట్లాడుతూ 16 ఫైనాన్స్ నిధులు మున్సిపాలిటీలకు ఏ విధంగా కేటాయిస్తే బాగుంటుందో అని పలువురుని అడిగారు. ఈ క్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రేడ్ సి మున్సిపాలిటీలో ఎదుర్కొంటున్న సమస్యలపై సమస్యలు లేవనెత్తారు. ముఖ్యంగా రాష్ట్ర జిఎస్టిపి కంటే జనాభా ఆధారంగా 16 ఆర్థిక సంఘం గ్రాంట్ ను విడుదల చేయడం వలన సీ గ్రేడ్ మున్సిపాలిటీలో ఏ విధంగా నష్టపోతున్నాయో తెలియజేశారు. మున్సిపాలిటీలో కొత్త అసెస్మెంట్ లకు అభివృద్ధికి ఎటువంటి అవకాశం లేదు ఎందుకంటే పట్టణ స్థానిక సంస్థ మొత్తం ల్యాండ్ స్కేల్ను కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన ఎస్‌ఎస్‌సి సంస్థ లీజుకు తీసుకుంది. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలో పోల్చినప్పుడు ఈ మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపు చాలా తక్కువగా ఈ కొద్ది నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అవకాశం చాలా తక్కువ ఉందని తెలిపారు. కాబట్టి రాష్ట్ర జిఎస్ డిపి కంటే పన్ను వసూలు 100% దాటిన మున్సిపాలిటీలకు ఈ గ్రాండ్ ను విడుదల చేయడం వలన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 15 ఫైనాన్స్ కమిషన్ వారు విడుదల చేసిన నిధులను హరితహారం మరియు డీఆర్సీసీ మెయింటెనెన్స్ కు సంబంధించిన జీతభత్యాలు చెల్లించుటకు అవకాశం కల్పించాలని కోరారు. 16 ఆర్థిక సంఘం మార్గదర్శకాలతో ద్రవ వ్యర్థాల నిర్వహణ కింద మున్సిపాలిటీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి నిధులు కేటాయించడం గురించి మాట్లాడారు. అనంతరం సిడిఎంబి కమిషనర్ విపి గౌతమ్ గారికి చిన్న మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు జీతభత్యాలు చెల్లించడంలో నిధులు సరిపోక అనేక మున్సిపాలిటీలు ఇబ్బంది పడుతున్నాయని వాటిని గమనించి సంవత్సరానికి జీతాలు చెల్లించుటకు సపరేట్ గ్రాంట్ సిడిఎంఏ నుండి విడుదల చేయాలని కోరారు.

# ఘనంగా మార్క్సిస్ట్ మహోపాధ్యాయ మావో వర్ధంతి సభలు




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మావో జెడాంగ్ 48 వ వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జరిగింది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు మాజీ జెడ్పిటిసి చంద్ర అరుణ మావో చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూ చైనాలో విప్లవాన్ని సాధించిన మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు మావో జెడాంగ్ బాటలో భారతదేశంలో సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన చైనాలో నూతన తరహాలో విప్లవాన్ని సాధించేందుకు కృషి చేసిన మావో ఆలోచనా విధానం శ్లాఘనీయమన్నారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ ల సిద్ధాంతం వెలుగులో చైనాలో విప్లవానికి మావో సారథ్యం వహించారని ఆమె తెలియజేశారు. మార్క్స్ రూపొందించిన సిద్ధాంతంలో పెట్టుబడిదారీ దేశాలలో ముందుగా విప్లవాలు వస్తాయని చెప్పారనీ, ఆ వెలుగులోని రష్యాలో లెనిన్ విప్లవం సాధించారని అన్నారు. వెనుకబడిన వ్యవసాయక దేశం, రాచరిక వ్యవస్థ కలిగిన దేశంలో విప్లవాన్ని మావో నడిపించారని, లాంగ్ మార్చ్ ద్వారా 20 సంవత్సరాలలో 1949 లోనే చైనా లో విప్లవాన్ని సాధించారని వివరించారు. మోడీ ప్రభుత్వం వివిధ సంస్కరణల పేరుతో ప్రజల పైన, కార్మిక వర్గం పైన, రైతుల పైన చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వ పాలనపై ప్రజలు పోరాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో, డివిజన్ సహాయ కార్యదర్శి బోస్ పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఐఎఫ్‌టియు ఇల్లందు ఏరియా కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏరియా కమిటీ సభ్యులు సీతారాములు, నరేష్, పార్టీ పట్టణ నాయకులు పిల్లి మల్లేష్, ఎస్ డి రంజాన్, బాలు, శ్యామ్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసికి గుర్తింపు పత్రం అందజేసిన యాజమాన్యం

## సమస్యల పరిష్కారంకోసం అన్నిస్థాయిల్లో చర్చలు జరపాలి

## యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలోగుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల తర్వాత యాజమాన్యం ఎట్టకేలకు గుర్తింపు సంఘంగా గెలుపొందిన ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి బృందానికి గుర్తింపు పత్రాన్ని అందించింది. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుర్తింపు పత్రాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమిరాజ్ కుమార్ లకు సింగరేణి సి అండ్ ఎం డి బలరాం అందజేశారు. గుర్తింపుపత్రం అందించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఏఐటియుసికి గుర్తింపు పత్రం ఇవ్వడంతో భాధ్యత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘంతో అన్ని స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వై.వి.రావు, ఎల్ ప్రకాశ్, కే.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోషం, పదకొండు ఏరియాల సెంట్రల్ ఆఫీస్ బేరర్సుతో పాటు బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్వో

## -పండ్లు పంపిణీ చేసిన డాక్టర్ సీతారాం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో లోతట్టు ప్రాంతాల పలు కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించారు. టేకులపల్లి యుపిఎస్ స్కూల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో ఉంటున్నవారిని కల్లూరు డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సీతారాం సందర్శించి పరామర్శించారు. వారికి పళ్ళు, తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకులపల్లి గ్రామంలో లోతట్టు ప్రాంత ఇళ్లల్లోకి వరద వచ్చి చేరడంతో పునరావాస కేంద్రం ఏర్పాటుచేసి తరలించడం జరిగిందని వారి బాగోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. లంక సాగర్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి పునరవస కేంద్రంలో ఉంటున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సూపర్వైజర్ బి. నాగేశ్వరరావు, బసిరుద్దీన్, ఎమ్మెల్ హెచ్పి సృజన, ఏఎన్ఎం మంగతాయారు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రక్కును ఢీకొన్న ఆర్టీసీ లహరి బస్సు

## -ఐదుగురికి స్వల్ప గాయాలు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

ఆగి ఉన్న ట్రాక్టర్ టక్కును ఆర్టీసీ లహరి బస్సు ఢీకొన్న సంఘటన మండల పరిధిలోని గార్లవోడ్డు గ్రామ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం క్రషర్ మిల్ నుండి డస్ట్ లోడుతో వెళుతున్న ట్రాక్టర్ టైర్ పేలటంతో ట్రాక్టర్ యజమాని ట్రాక్టర్ ట్రక్కును యజమాని పక్కన నిలిపి వెళ్లారు.ఇదే క్రమంలో సోమవారం తెల్లవారుజామున భద్రాచలం నుండి ఆర్టీసీ లహరి బస్సు మియాపూర్ వెళ్తుండగా గార్లఒడ్డు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆగి ఉన్న ట్రాక్టర్ టక్కును ఢీకొంది. ఆర్టీసీ బస్సులో 17 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఐదురికి స్వల్ప గాయాలయ్యాయి.పెద్ద శబ్దం రాగానే ప్రయాణికులు ఒకసారిగా ఉలిక్కిపడ్డారు. సంఘటన స్థలాన్ని ఏన్కూరు ఎస్సై బాదావత్ రవి పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఖమ్మం వరద బాధితులకు విరాళాల సేకరణ

## - కార్మిక వర్గం, పేద ప్రజలను తక్షణమే ఆదుకోవాలి
## - సిఐటియు పెనుబల్లి మండల కమిటీ




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఇటీవల కురిసిన వర్షాలతో ఖమ్మం పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కార్మిక వర్గం, పేద ప్రజల సహాయార్థం సిఐటియు పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. 13,200 రూపాయలు సేకరించారు. సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 11వ తేదీన జరిగే కార్మికుల నిత్యవసర వస్తువుల పంపిణీలో భాగస్వామ్యం చేస్తామని, ప్రతి ఒక్కరు స్పందించి అత్యధిక సంఖ్యలో విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి కూడా సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విటాల్రావు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రకృతి వైపరీత్యాలతో పేద ప్రజలు అల్లాడిపోతున్నారని, అందరూ సహకారం అందిస్తున్నారని అందులో భాగంగా సిఐటియు కూడా పూనుకుందని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి అందవలసిన సహాయం ఎక్కువ మొత్తంలో అందించాలని, పేద కార్మిక వర్గాల వరద బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. వి ఎం బంజర్ సెంటర్ నందు విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి కమిటీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమాలి యూనియన్ మిద్దె స్వామి,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు, పరికిమళ్ళ చిరంజీవి, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ వర్కర్స్ యూనియన్, తదితర సంఘాలు వారు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవాలి

## - యర్రా శ్రీకాంత్



**ఖమ్మం.సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం సుందరయ్య భవన్ లో సోమవారం సి.పి.ఎంపార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశం మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ

ఖమ్మం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు నగరాన్ని ముంచెత్తాయి అని తెలిపారు నగరంతో సహా జిల్లాలో సుమారు పదివేల కుటుంబాలు నష్టపోయాయి అని,నగరంలో వేలాదిమంది గృహాలు పూర్తిగా మునిగిపోయి కట్టు బట్టలతో మిగిలినారు అని,మున్నేరు పరివాహక ప్రాంతంలో పంటలు దెబ్బతిన్నాయి అని,సర్వం కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పూర్తిగా మునిగి దెబ్బతిన్న గృహాలకు మూడు లక్షల పరిహారం ఇవ్వాలని. పాక్షికంగా దెబ్బతిన్న గృహాలకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని.,వరదల్లో కొట్టుకుపోయి మరణించిన వారికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని.,దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 20,000 నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి తిరుపతి రావు, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జె వెంకన్న బాబు,సి.హెచ్ భద్రం,ఎస్.కే హుస్సేన్ , చిరంజీవి, ఫకీరు సాహెబ్, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ పాత్రికేయుడు సమ్మయ్య మృతి



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

సీనియర్ పాత్రికేయుడు అబ్బగాని సమ్మయ్య గౌడ్ (48 )అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, సోమవారం తెల్లవారుఝామున నగరం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వార్త దినపత్రికలో నగర పాలక విలేకరిగా పనిచేస్తున్న ఆయనకు భార్య కూతురు కుమారుడు ఉన్నారు. ముస్తఫానగర్ నిమ్మతోట ఏరియాలో ఉన్న ఆయన స్వగృహం లో ఉంచిన మృతదేహాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ మందడపు లక్ష్మి మాజీ కార్పొరేటర్ మందడపు మనోహర్ పలువురు పాత్రికేయులు సందర్శించి నివాళులర్పించారు ఎప్పుడూ అందర్నీ చిరునవ్వుతో పలకరించే వ్యక్తి దూరం కావడంతో విషాదఛాయలు అలుముకున్నాయి

# మోకు దెబ్బ కమిటీ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా గడ్డం వెంకటేశ గౌడ్



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడజన హక్కుల పోరాట సమితి “మోకుదెబ్బ” జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్,తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చర్చించి రాష్ట్ర జిల్లా కమిటీలలో నూతనంగా నియమించడం జరిగింది.ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన తొడుపునూరి దానయ్య గౌడ్ ని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా,మరియు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్ గౌడ్ ని మోకుదెబ్బ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించడం జరిగింది.ఈ నియామకం మళ్ళీ రాష్ట్ర, జిల్లా మహాసభలు నిర్వహించేవరకు కొనసాగడం జరుగుతుంది అన్నారు. పై నాయకులు మాట్లాడుతూ :- నూతనంగా నియమించబడిన నాయకులు గౌడ కులస్తుల, గీత కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తూ గౌడ కులస్తులకు అన్ని రంగాలలో కుల ధమాషా ప్రకారం వాటా కోసం పార్టీలకు అతీతంగా పోరాడాలని, గౌడ సామాజిక వర్గాన్ని ఐక్యం చేయాలని కోరుతూ మీకు రాష్ట్ర జాతీయ కమిటీలు పూర్తి అండదండగ ఉంటుంది అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని రాష్ట్ర.. జాతీయ కమిటీల ఆధ్వర్యంలో పూల మాలలతో శాలువాలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

# వరదల వల్ల సర్టిఫికెట్లు పోగొట్టుకున్న వారికి 'నా ఖమ్మం కోసం నేను' కార్యక్రమం

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 9:** ముంపు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న వారికి నా ఖమ్మం కోసం నేను కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో సామాగ్రితో పాటు, సర్టిఫికెట్లు, పత్రాలు పోగొట్టుకున్న ముంపు ప్రాంతాల వారికి సర్టిఫికెట్ల, పత్రాల జారీకి పకడ్బందీ కార్యాచరణ చేపట్టనున్నట్లు అన్నారు. ఇట్టి ప్రక్రియ నిమిత్తం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధి మినహాయించి, గ్రామీణ ప్రాంతాలు, సత్తుపల్లి, వైరా, మధిర పట్టణ ప్రాంతాల్లో 72 బృందాలను ఏర్పాటుచేశామన్నారు. ఇట్టి బృందాలు ముంపు ప్రాంతాల్లో పర్యటించి దరఖాస్తులు స్వీకరిస్తాయన్నారు. ఇంటి యజమాని నుండి దరఖాస్తుల స్వీకరణ భాగంగా, తమకు, తన పిల్లలకు సంబంధించిన సర్టిఫికెట్ల వివరాలు దరఖాస్తులో పొందుపర్చాలని ఆయన తెలిపారు. దరఖాస్తులో పొందుపరిచిన సర్టిఫికెట్ల వివరాల ఆధారంగా సంబంధిత శాఖల అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తుల స్వీకరణ 10 రోజులపాటు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఏరోజుకారోజు సాయంత్రం శాఖల వారిగా క్రోడీకరించి, రిజిష్టర్ లో నమోదులు చేయాలన్నారు. సర్వేలో మిస్సయిన దరఖాస్తుదారులకు సర్వే ప్రక్రియ ముగిశాక ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. రెండో వారంలో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టబడునని, ఒక దరఖాస్తుదారునికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను పొందిన మీదట, లామినేషన్ చేపట్టి, ఒక ఫోల్డర్ లో దరఖాస్తుదారునికి తిరిగి ఇంటివద్దనే అందజేయనున్నట్లు ఆయన అన్నారు. సర్టిఫికెట్ల జారీకి మీ సేవ, ధరణి, ఇతరత్రా రుసుము, లామినేషన్ ఖర్చు అంతయు ప్రభుత్వమే చెల్లిస్తుందని, దరఖాస్తుదారునికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. విదేశాల్లో అడ్మిషన్లు, ఉపాధి తదితర అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాట్ లైన్ నెంబర్ తెలియజేస్తూ, టోల్ ఫ్రీ నెం. 1077 కి సంప్రదించాలని, 9063



211298 నెంబర్ కి వాట్సాప్ ద్వారా అత్యవసరానికి సంబంధించి రుజువులు సమర్పించాలన్నారు. ఇట్టి వారికి ప్రోవిజనల్ సర్టిఫికెట్లు వారంలో అందజేసేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. అత్యవసరమైన వారు, అత్యవసరానికి ఆధారాలు తప్పక సమర్పించాల్సి ఉంటుందన్నారు. పై సర్టిఫికెట్ల జారీ కేవలం ఇటీవలి భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు కోల్పోయిన ముంపు ప్రాంతాల వారికి మాత్రమే నని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఈడీఎం దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 9:** చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్యార్థులు చక్కగా చదువుకొని నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. సోమవారం వైరా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. కళాశాల తరగతి గదులు, నిరుపయోగంగా ఉన్న రూమ్ లు, బెస్మెంట్ దశలో ఉన్న నిర్మాణాలు, గ్రౌండ్, పరిసరాలను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అదనంగా వేర్వేరు టాయిలెట్ బ్లాకుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణానికి అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదిలో విద్యా బోధనను గమనించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యా పట్ల తనకువున్న అభిరూచిని విద్యార్థులతో పంచుకుంటూ, నేను జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ అంటూ వారితో సంభాషణ ప్రారంభించారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని, కష్టంగా కాకుండా, ఇష్టంగా చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యతోనే ప్రతిఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్య మనని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. చదువు అనే నిచ్చెన తో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చుని తెలిపారు. లక్ష్యం పెట్టుకొని, అట్టి లక్ష్యాన్ని నోట్ బుక్ లో వ్రాసుకొని ప్రతిరోజు చూసుకొని, ఆ దిశగా దృఢనిశ్చయంతో అడుగులు వేయాలని, లక్ష్య సాధన వరకు విశ్రమించవద్దని వివరించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్ననాడే చక్కగా చదువుకోగల్గుతారని తెలిపారు. ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన డ్రగ్స్, మాదక ద్రవ్యాలను విద్యార్థులు, యువత వాడవద్దని కలెక్టర్ సూచించారు. తెలువనితనం, ఫ్యాషన్ మోజులలో పడి సమాజంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వాడకం రోజురోజుకి పెరిగిపోతున్నాయని వాటిని ఆరికట్టేందుకు అధికారులు, ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రగ్స్, సిగరేట్ త్రాగడం ద్వారా జరిగే ప్రమాదాల వలన మనమే కాకుండా మన కుటుంబం కూడా చాలా నష్టపోతుందని కలెక్టర్ హితబోధన చేశారు. ఈ సందర్భంగా వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, కళాశాల అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

# పెనుబల్లి మండలంలో మట్ట దయానంద్ పర్యటన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పెనుబల్లి మండలంలో సోమవారం పర్యటించారు. పెనుబల్లి మండలంలోని ఎడ్ల బంజర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడుని పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స పొంది ఆరోగ్యవంతంగా తిరిగి వచ్చిన మనోహర్ నాయుడు ని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటేశ్వరరావు కోడలు పద్మశ్రీ దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, చీకటి చిన నరసింహారావు, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, పంది వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరావు, బానోతు రాధాకృష్ణ, కాకా వెంకటేశ్వర్లు, పసుమర్తి విశ్వనాథ్, రాజబోయిన ప్రకాష్, మల్లెల రాజా, పాల్గొన్నారు.

# ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 9:** ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో వైరా రిజర్వాయర్ లోతట్టు ప్రాంతాలు, మున్సిపాలిటీ లోని నాలుగో వార్డ్ లో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. వరద ముంపు ప్రాంత వాసులతో మాట్లాడారు. రిజర్వాయర్ ను ఆనుకొని ఉన్న రాజీవ్ నగర్ కాలనీ రిజర్వాయర్లో తెప్పపై ప్రయాణించి కాలనీలోని సహాయక చర్యలను కలెక్టర్ పరిశీలించారు. వరద తగ్గేవరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉండాలని అన్నారు. అధికారులు, సిబ్బంది సూచనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వసతి గృహంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో సౌకర్యాలు మంచిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాలు పడుతున్నట్లు జాగ్రత్తలు







తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని, నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ వేణు, రెవెన్యూ అధికారులు, మండల అధికారులు తదితరులు ఉన్నారు.

# మండపాల వద్ద డిజే పెడితే బైండోవర్ తప్పదు

### -సబ్ ఇన్స్పెక్టర్.పి.సంతోష్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

వినాయక మండపాల వద్ద డీజేలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో డిజే యజమానులు, ఆపరేటర్లు,డ్రైవర్లుతో సోమవారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వినాయక మండపాల వద్ద డిజేలు పెట్టటానికి వీలు లేదని అన్నారు.కాదని ఏర్పాటు చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతే కాకుండా వారి ని ముందస్తుగా బైండోవర్ చేస్తామని అన్నారు.వినాయక చవితి ఉత్సవాలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మండలంలో వేడుకలు విజయవంతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డిజే ఆపరేటర్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ నష్టం జరగకుండా సమన్వయంతో చేద్దాం

### -మండల స్థాయి అధికారుల సమావేశంలో...

### -జిల్లా మైనింగ్ ఏడీ సాయినాథ్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

వర్షాల వలన ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా మైనింగ్ ఏడీ ఆర్.సాయినాథ్ అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారుల తో రివ్వూ సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలం లోని ముంపు గ్రామాలలో వర్షాలు,వరదల వలన ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్యయంతో పని చేశారని ప్రశంసించారు. అదే విధంగా తిరిగి వర్షాలు, వరదలు వస్తే ఎలా ముందుకు సాగాలని అనే విషయం పై అందరూ సమన్యం చేసుకోవాలని సూచించారు.విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది జోరు వానలో కూడ విద్యుత్ సమస్యలను పరిహరించినందుకు దస్యావాదాలు తెలిపారు. గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు హెడ్ కోటర్స్ లోనే ఉండాలని సూచించారు.ఆస్తి నష్టమును కాపాడాలని పోయినప్పటికీ ప్రారంభం మాత్రం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికార యంత్రంపై ఉందని అన్నారు.వరద బాధితుల సహాయార్థం దాతల నుంచి విరాళాలు సేకరించాలని సూచించారు .బలవంతంగా కాకుండా స్వచ్ఛందంగా... వారే ముందుకు రావాలని సూచించారు.గ్రామాలలో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, ఎంపీడీవో.ఎం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,ఎస్సై పి సంతోష్,ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత,ఐకెపి ఏపిఎం అశోక రాణి,ఇరిగేషన్ ఏఈ నరేష్,ఏవో అరుణ కుమారి,పి ఆర్ ఏ ఈ ప్రసాద్,వైద్యశాఖ సంబంధించి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా, జల్లేపల్లి పునరవాస కేంద్రాలను సందర్శించిన జడ్పీ సీ ఈవో దీక్షత రైనా

### -పునరావాస కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలి
### -రాకాసి తండా వరద బాధితులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారం ఉంటుంది
### -పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి
### -సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి







తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా, జల్లేపల్లి గ్రామాలలో సోమవారం ఖమ్మం జిల్లా జడ్పీ సీఈవో దీక్షత రైనా సందర్శించారు. వరదలు వచ్చి నిరాశ్రయులైన రాకాసి తండా వరద బాధితులను చూచి చలించిపోయారు బాధితులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారం ఉంటుందని ఆమె ధైర్యం చెప్పారు. అనంతరం జల్లేపల్లి గ్రామంలోని పునరవాస కేంద్రాన్ని సందర్శించి నిరాశ్రయులైన ప్రజలకు అన్ని విధాలుగా భోజనం ఏర్పాట్లు సమస్యలు తలెత్తకుండా చేయాలని మండల అధికారులకు సూచించారు. జల్లేపల్లి పునరావస్ కేంద్రంలో రాకాసి తండా వరద బాధితులకు స్వయంగా భోజనం వడ్డించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ..ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశిస్తున్నామని ఆమె అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లోని ప్రజలు కూడా నివాస పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఎవరికైనా శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి తెలపాలని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరికైనా వైరల్ ఫీవర్ వస్తే పల్లె డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్,ఎంపీ ఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనూష, జల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్ రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ షేక్ అజీజ్ ఏఎన్ఎం సుగుణ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తాం

### -లబ్దిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు లు అన్నారు. అదివారం మండలంలోని తూము ప్రకాశరావు భవన్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టీవిక్రమార్క సిఫార్సు మేరకు లబ్దిదారుడు తోటపల్లి కొండలరావు కుటుంబసభ్యులు సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుకు చేసుకోగా చెక్కును సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు చేతుల మీదుగా లబ్దిదారులైన కొండలరావు సతీమణి తోటపల్లి మరియమ్మకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన తోటపల్లి కొండలరావుకు పదహారు నెలల క్రితం పక్షవాతం రావడంతో మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్ లో ప్రముఖ జనరల్ వైద్యనిపుణులు టి పవన్ కుమార్ మెరుగైన వైద్యసేవలందించడం జరిగిందన్నారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశ్యంలో నెల నెల బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి మండల ప్రజలకు వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యసేవలందిస్తూ పేదల ఆసుపత్రిగా పేరుగాంచిన మేఘశ్రీ హాస్పటల్ వైద్యులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కలకోట సహాకార సంఘం అధ్యక్షులు కర్నాటి రాంకోటేశ్వరరావు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల నాయకులు వల్లెబోయిన వీరభద్రం, మేఘశ్రీ హాస్పటల్ నిర్వాహకులు ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు టిటిడిసిలో మహిళా రాజకీయ రిజర్వేషన్లు బీసీమహిళ కోటా పై రాష్ట్ర సదస్సు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

నేడు ఖమ్మం నగరంలోని టీటీడీసీ భవనంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి , బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ వేదిక ఆధ్వర్యంలో " మహిళా రాజకీయ రిజర్వేషన్లు : బీసీ మహిళా కోటా " అంశంపై రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించ నున్నట్లు సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్ . నజిమా సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించనున్న ఈ రాష్ట్ర స్థాయి సదస్సుకు ప్రముఖ కవయిత్రి , రచయిత్రి, మట్టి పూల వేదిక అధ్యక్షురాలు జూపాక సుభద్ర , వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. వీరితోపాటు అతిథులుగా బిసి రాజకీయ మహిళ రిజర్వేషన్ వేదిక అధ్యక్షురాలు దాసోజు లలిత , రాడియన్ అసిస్టెంట్ ఎడిటర్ డాక్టర్ ఆయేషా సుల్తానా , చిట్యాల ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్యాల శ్వేత , వి సి కె పార్టీ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్ , ఆల్ ఇండియా ఓబీసీ జాక్ కన్వీనర్ పటేల్ వనజ , ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ , యువం ఫౌండేషన్ అధ్యక్షుడు , ప్రముఖ పిల్లల కూరపాటి ప్రదీప్ , ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ గ్రీష్మ , వీరానారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు మారోజు సృజన , దిశా కమిటీ సభ్య రాలు లక్ష్మి , ఐకెపి సి సి అనురాధ , లంబాడితెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు , తెలంగాణ ఉద్యమకారిణి రెడ్డి బోయిన వరలక్ష్మి , బిజీ మహిళా రాజకీయ రిజర్వేషన్ వేదిక లీగల్ అడ్వైజర్ టి .లక్ష్మీదేవి లు పాల్గొంటున్నారని , వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు బాణోతు త్రివేణి అధ్యక్షతన ఈ సదస్సు జరుగ నుందని చెప్పారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు.

# వైరాలోముంపుకు గురైన వార్డులను పరిశీలించిన:-

### -జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్



**వైరా.సూర్యమేజర్ న్యూస్:**
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ నాలుగో వార్డ్ లో వరద ముంపు గురైన రాజీవ్ నగర్ కాలనీ ని జిల్లా కలెక్టర్ ముజాముల్ ఖాన్ పరిశీలించారు అనంతరం రిజర్వాయర్ ను ఆనుకొని ఉన్న రాజీవ్ నగర్ కాలనీ రిజర్వాయర్లో తెప్పపై ప్రయాణించి కాలనీని కలెక్టర్ పరిశీలించారు వరద ముంపుకు గురైన కాలనీ ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ తెలిపారు వరద తగ్గేవరకు ప్రభుత్వం కల్పించిన వసతి గృహంలోనే ఉండాలని కోరారు అనంతరం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిదిలావస్థకు చేరుకున్న భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు శిథిలావస్థల చేరుకున్న భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని జిల్లా కలెక్టర్కు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు కలెక్టర్ వెంట మండల రెవెన్యూ అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

### -సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈ నెల 11న మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలోని బస్టాండ్ లో పోరాట వారోత్సవాలను ప్రారంభిస్తున్నామని, ఈ ప్రారంభ సభకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ములు జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు విచ్చేసి ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ నెల 12న ఆళ్లపాడు గ్రామంలో బుంగ వీరయ్య స్థూపం వద్ద సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ సర్పంచ్ పారా సుబ్బయ్య పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 13న గోవిందాపురం(ఎల్)లో తమ్మారపు గోవిందు స్థూపం వద్ద, చిరునోముల గ్రామంలో తామ్రపత్ర గ్రహీత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకీరామయ్య స్థూపం వద్ద జరుగు వారోత్సవాలలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ నెల 14 బ్రాహ్మణపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ సర్పంచ్ కొంగర అప్పయ్య స్థూపం వద్ద జరిగే వారోత్సవాలలో సిపిఐ సీనియర్ నాయకులు పారుపల్లి రాఘవులు పాల్గొంటారన్నారు. ఈ నెల 15న సీతానగరంలో సిపిఐ జాతీయ ఉపప్రధాన కార్యదర్శి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నల్లమల్ల గిరిప్రసాద్ స్థూపం వద్ద జరిగే వారోత్సవాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 16న వారోత్సవాలలోని ముగింపు సభను రాపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నల్లమల్ల సత్యనారాయణ స్థూపం వద్ద ముగింపు సభ నిర్వహించున్నట్లు ఆయన తెలిపారు. ఈ ముగింపు సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పాల్గొంటారని తెలిపారు.

# కళాకారుడుగా రాణిస్తున్న కొత్త లింగాల చంద్రమోహన్

### -పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాల్లో సత్తా చాటుతున్న యువకుడు

### -రాష్ట్ర గవర్నర్ ఇతర ప్రముఖుల ప్రశంసలు





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కళ కళ కోసం కాదు ప్రజల కోసం అనే నానుడ్ని వంట పట్టించుకోని ఆ యువకుడు కళాకారుడిగా అత్యంత ప్రతిభ కనబరుస్తూ విశేషంగా రాణిస్తు న్నాడు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ తో పాటు పలువురి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. ఆ యువకుడే మండలంలోని కొత్త లింగాల గ్రామానికి చెందిన నరాటి చంద్రమోహన్ కడు బీద కుటుం బంలో పుట్టిన చంద్రమోహన్ విద్యార్థి దశలోనే కళాకారుడిగా గాయకుడిగా రాణిస్తూ అటు ఉపాధ్యా యులు ఇటు విద్యాశాఖ అధికారుల ప్రశంసలు పొందారు. పలు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించడానికి పలు రకాల రూపకాలు, నాటికలు, పాటలు, పల్లె సుద్దులు, బుర్రకథ లాంటివి ప్రదర్శిస్తూ మేటి కళాకారుడిగా ఎదిగాడు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ల ప్రశంసలు పొందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొంటూ కళాకారుల ఆటపాట ప్రోగ్రాం తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణ ఉద్యమ ఆవిష్కతను తెలంగాణ ప్రజలకు వివరిస్తూ తెలంగాణ ఉద్యమానికి ఊపు తీసుకురా వడంలో కీలక భూమిక పోషించారు. అదేవిధంగా ఇటీవల తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యవేక్షణలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ న్యూట్రిషన్ కార్యక్రమంలో పల్లె సుద్దులు, బుర్రకథ లాంటి ప్రదర్శనలు ఇచ్చి గవర్నర్ తో పాటు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ హర్షవర్ధన్ తో ప్రశంస పత్రాలతో పాటు షీల్డ్ లు పొందారు. రెక్క ఆడితేనే డొక్కా నిండే పరిస్థితి లో ఉన్న చంద్రమోహన్ తన కుటుంబ భారాన్ని అష్ట కష్టాలు పడి నెట్టుకొస్తున్నాడు. ఉన్నదాంట్లోనే తన పిల్లలకు విద్యను అందిస్తూ ముందు సాగుతున్నాడు.

కళారూపాలు లేని సమయంలో తన భార్యతో పాటు వివిధ రకాల కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పూట గడవక పస్తులు ఉన్న రోజులు ఎన్నో ఉన్నాయని ఆయన కన్నీటితో చెప్తుంటారు .ఇప్పటికైనా ప్రభుత్వం తనను కళాకారుడిగా గుర్తించి ఆదుకోవాలని ఆర్థికంగా తోడ్పాటును అందించాలని ఆయన వేడుకుంటున్నాడు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అండగా వుండాలనే లక్ష్యంతో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ల కృషితో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ సహకారంతో నారాయణపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులు కట్టా నాగమ్మ రూ.27,000 చెన్నాలక్ష్మి రూ. 27,000 మారుతి రామకోటమ్మ రూ. 17000 ల చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తినేని తిరుపతయ్య చేతుల మీదుగా అందిం చారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు బత్తినేని తిరుపతయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆ పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి మల్లు భట్టి విక్రమార్క క్యాలెండర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవ.డాక్టర్. జి రత్నకుమార్ అండ్ లిట్రసి ఇండియా ట్రస్ట్ చెన్నై వారి ఆర్థిక భాగస్వామ్యంతో వయోజన విద్య కేంద్రాలు ప్రారంభం





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**
ముదిగొండ మండలంలోని 15 గ్రామాల్లో వయోజన విద్యా ప్రారంభం జీసస్ బ్లెస్సింగ్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో రెవ.డాక్టర్. జి రత్నకుమార్ ఆధ్వర్యంలో మరియు లిట్రసి ఇండియా ట్రస్ట్ చెన్నై వారి ఆర్థిక భాగస్వామ్యంతో వయోజన విద్య కేంద్రాలు ప్రారంభం చేశారు. శిక్షణ పొందిన టీచర్లు ప్రాజెక్ట్ ఆఫీసర్స్ పాల్గొన్న ఈ సమావేశంలో ప్రైమర్ సెట్స్ ,బ్లాక్ బోర్డ్స్ , లైట్స్ , పలకలు నో అందించారు. హాజరైన స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి పంపిణీ చేయడం జరిగింది. రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అక్షర జ్ఞానం లేక నేటికీ అభివృద్ధి లేకపోవడం చదువు ఎంత అవసరమో వివరించారు అలాగే లెట్రిసి ఇండియా టెస్ట్ ద్వారా ఇటువంటి గొప్ప అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసస్ బ్లెస్సింగ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు జి రత్నకుమార్ వివరిస్తూ ప్రారంభించిన మొదలు పది నెలలు ముగించేసరికి తప్పక వయోజనులందరూ చదవగలరని నమ్ముతు న్నామని తెలియ జేశారు. పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది అని చెప్పారు సమావేశంలో శిక్షణ పొందిన టీచర్లు పాడిన మోటివేషన్ పాటలు విని అందరూ ఆకర్షితులు కావడం విశేషం వర్షం కురుస్తున్న గాని వయోజనులు హాజరు కావడం వారి ఆసక్తి కి నిదర్శనం ఈ కార్యక్రమంలో పాల్గొనిన వారు ముదిగొండ నుండి ఎజ్రా , కమల, జగ్గయ్యపేట నుండి నరసరావు , మల్లారం నుండి గ్రామ పెద్దలు , మాజీ సర్పంచ్ కుక్కల లాజరు, నిమ్మకాయల రాజు, వెంకటి, రాజు, జయరాజు, గోపి ,ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# శీనన్న చొరవతో మున్నేరు బాధితులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు

- ప్రతిపక్షాలు వరదల పై బురద రాజకీయాలను మానుకోవాలి
- హైడ్రా పెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి
- మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- నాయుడుపేట, జలగంనగర్ వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ







**సూర్య బ్యూరో/ ఖమ్మం రూరల్ :**

మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మున్నేరు నిర్వాసితులందరికీ ఇళ్ల స్థలం లేదా డబుల్ బెడ్ రూం ఇళ్లు వస్తాయని, వరదల పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రవేశపెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి అని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట, జలగం నగర్ లోని వరద బాధితులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తో కలిసి నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు అనుమతులు ఇవ్వడం ద్వారానే అనేక మంది పేదలు ఈనాడు వరద బాధితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్షంగా వచ్చి పేదల బాధలను చూసి చేతనైనా సాయం చేయాలని హితవు పలికారు. అంతే తప్ప వరదలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మాజీ సర్పంచ్ లు బండి జగదీశ్, మద్ది వీరా రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, సురేష్ నాయక్, మెండె వెంకటేశ్ యాదవ్, అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, బానోతు హరి, వెంకట నారాయణ, రానేరు మురళీ, కరాటే వేణు, బానోతు సాయి, గుగులోతు శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మున్నేరు ముంపు బాధితులకు దుప్పట్లు పంపిణీ






**సూర్య బ్యూరో/ ఖమ్మం రూరల్ :**

ఖమ్మం భారీ వర్షాలు మున్నేరు ముంపుకు గురైన రామన్నపేటలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ పర్యటించి బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు అనేక ఇల్లు దెబ్బతినే వస్తువులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు ముంపుకు గురైన బాధితులను ఆర్థిక స్తోమత కలిగిన వారు ఆదుకోవాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం బాధితులకు జరిగిన నష్టాన్నించిన వేసి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు దారా నాయకులు ఎర్ర గంగాధర్ నామ ఏసురత్నం సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## విఘ్నాలు తొలగించే సిద్ధి వినాయకుడి ఆశీస్సులు అందరికి ఉండాలి

### –టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)–**

గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు, వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని సోమవారం సుజాత నగర్ మండలం రాఘవాపురంలో వినాయకుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే గణపతి, విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలిగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు.



## తహశీల్దార్ కార్యాలయంలో కాళోజి 110 వ జయంతి వేడుకలు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండల తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ భాష పండితులు,కవి కాళోజీ నారాయణ రావు 110 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ స్వాతి బిందు కాళోజి నారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ఉద్యమ పితామహుడని, తెలంగాణ భాష సాహిత్యంలో ప్రసిద్ధి చెందిన వ్యక్తిగా ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. 1915 లో వరంగల్ జిల్లాలోని కలోజీ గ్రామంలో జన్మించారని, సామాజిక అంశాల పట్ల,సాహిత్యం పట్ల ఆయనకు అమితాసక్తి కలిగి ఉండేవారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాజకీయవేత్తగా గుర్తింపు పొందారని, 1992 లో ఆయనను భారత ప్రభుత్వం పద్మభూషణ్ తొ సత్కరించిందని, ఆయన జయంతి తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు బానోత్ దుర్గాప్రసాద్, తంబర్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు బట్టలు దుప్పట్లు పంపిణీ

### –: భూక్య సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలంలో పెద్దతండ గ్రామ పంచాయతీ నక్కలగడ్డ బజార్, కేబీఆర్ నగర్ కాలనీ మరియు సాయిప్రభాత్ నగర్ నందు వరద ముంపు నకు గురైన సుమారు 150 కుటుంబాల వారు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ గారికి అన్న మేము వరదల వల్ల సర్వం కోల్పోయాము అని మాకు కట్టుకోవడానికి కట్టు బట్టలు కూడా లేవు అని బోరణ విలపించగా వెంటనే స్పందించిన సురేష్ నాయక్ మూడు వందల చీరలు తన సొంత ఖర్చులతో స్థానికులకు అందించి వారికి నేనున్నాను అని ధైర్యం చెప్పి ఏ అవసరం ఉన్న ఏ ఆపద వచ్చినా మనకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా మీకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. వారికి సహకరించిన వారిలో ఖమ్మం జిల్లా నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్ బెల్లంకొండ బాణోత్ హరి మండల నాయకులు ఎన్ పీ చారి గ్రామ నాయకులు శేష్ రెడ్డి రంజిత్ నాయక్ సంతోష్ సైధ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సిపిఎం పార్టీ నెహ్రూ నగర్ శాఖా మహాసభలు





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండల నెహ్రూ నగర్ సిపిఎం పార్టీ శాఖా 5వ మహాసభలను కారం సంజీవయ్య నగర్ లో దేవులపల్లి యాకయ్య, కూకట్ల శంకర్ ల అధ్యక్షతన సోమవారం ఏర్పాటైన సభలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ పాల్గొన్నారు. ఆర్ బీ జేనార్ధన్ రాజు అధ్యక్షతన జరిగిన సభలో రమేష్ పాల్గొని మాట్లాడుతూ మహా సభ లో ప్రజా సమస్యలను గుర్తించి శాఖా సభ్యులు పనిచేయాలని పిలుపు నిచ్చారు. మన రాష్ట్ర కేంద్ర మంత్రులు, ఎంపీలు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలనీ డిమాండ్ చేశారు. తుపాను వరదల ను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు . వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై వత్తిడి తెచ్చి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ మహాసభలలో పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు ను పారిశ్రామిక కేంద్రంగా గుర్తించి నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తెచ్చిన మానిఫెస్టో అమలు కోసం ప్రభుత్వం పై వత్తిడి తేవాలి అని అన్నారు. అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు, మున్సిపాలిటీలో పరిశుభ్రమైన నీరు, మిషన్ భగీరథనీరు, పారిశుధ్యం పనులు ప్రతీ రోజు ఇవ్వాలని కోరారు. ఈ సభలలో పార్టీ నాయకులు మన్యం మోహన్ రావు, ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, సుల్తానా, తాండ్ర కాంత, మన్యం మమత, బత్తుని సత్యనారాయణ, ఆడేపు కృష్ణ, అన్నం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలో కళ్యాణి పురం గొందిగూడెం, సెక్టార్లలోఅంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం వారోత్సవాలను సోమవారం సెంటర్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, 0 నుండి 5 సంవత్సరాల లోపు అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న పిల్లలకు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, తద్వారా రక్తహీనత బలహీనత లేని ఆరోగ్యవంతమైన బాలబాలికలను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఎటువంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఉపయోగాలు ఉంటాయో వివరించి చెప్పటం జరిగింది. అనంతరం బండ్ల రజితకు స్త్రీమంతం, నాగచైతన్య, లోహితులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జి రాజ్యలక్ష్మి ,ఆశా వర్కర్, ఈ రమణ, అంగన్వాడీ టీచర్లు ఈ కళ్యాణి, సి హెచ్ హేమలత, జి గురవమ్మ, నాగమణి, దేవ కుమారి, శారద బాలింతలు పి మంగమ్మ, సౌజన్య, మౌనిక, గర్భిణీ స్త్రీ సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## అప్పుకు లేని షరతులు రుణమాఫీకి ఎందుకు.?

### ఆన్‌లైన్ తప్పిదాలకు రైతు బాధ్యుడా

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** అప్పుకు లేని షరతులు రుణమాఫీకి ఎందుకు అని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రశ్నించారు. సోమవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో జరిగిన సమావేశంలో కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల వాగ్ధానాలు అన్నీ హామీలకు ఎక్కువ అమలుకు తక్కువ చందంలా ఉన్నాయి అని అన్నారు. జిల్లాలో 5లక్షలకు పైగా రుణ గ్రహీతలు ఉంగా కేవలం ఉండగా కేవలం 1.88లక్షల మందికి మాత్రమే రద్దు చేసారని వీరి శాతం 23 మాత్రమేనని అన్నారు. అప్పు ఇచ్చేటప్పుడు లేని షరతులు రుణమాఫీ సమయంలో విధించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల వాగ్ధానం చేసి అంతకంటే ఎక్కువ ఉన్న అప్పు తీర్చి తేనే ఈ రూ.2 లక్షలు అప్పు మాఫీ చేస్తాను అనడం పొమ్మన లేక పొగ పెట్టిన సామెతలా ప్రభుత్వ వ్యవహారం ఉందని అన్నారు. అర్హులు అయిన రైతుల పేర్లులోని అక్షర దోషాలు, ఆధార్‌లోని లోపాలు, రేషన్ కార్డు లేని కారణాలు చూపుతూ ఋణమాఫీ ఎగవేతకే ప్రభుత్వం చూస్తున్నట్లు అనిపిస్తుందని అనుమానం వ్యక్తం చేసారు. రూ,30 వేలు,50 వేలు,75 వేలు చిన్న మొత్తాలు ఉన్న రైతులకు కొందరికి రద్దు కాకపోవడం అత్యంత బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. షరతులు లేని రుణమాఫీకి ప్రభుత్వం ఇప్పటికైనా నడుం బిగించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, మండల కన్వీనర్ చిరంజీవి, మండల కమిటీ సభ్యురాలు తగరం నిర్మల, కారం సూరిబాబు, మడిపల్లి వెంకటేశ్వరరావు, తుట్టి వీరభద్రం, కుంజ మురళి, కలపాల వీరభద్రం, నారం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల కేంద్రమైన బూర్గంపాడు సోమవారం నిరసన చేపట్టి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యావనరుల కేంద్రంలో అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు ఆకుల పద్మావతి, కార్యదర్శి ధరావత్ బుజ్జిలు మాట్లాడుతూ 25 ఏళ్లుగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు పెడుతున్నామని, గత ప్రభుత్వ హయాంలో రూ 2వేలు పెంచి ప్రతినెలా అందించారని, ప్రభుత్వం మారాక తమకు వేతనాలు సరిగా అందడంలేదని, గ్రామాల్లో చిన్న చితకా కారణాలతో డ్వాక్రా గ్రూపుల పేరుతో కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 54,200 మంది మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారని, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం ద్వారా పాఠశాలల్లో వంట కార్యక్రమాన్ని ప్రయివేటు సంస్థకు అప్పగించే విధానాన్ని ప్రభుత్వం విరమించాలన్నారు. మెనూ చార్జీలు సరిపోవడంలేదని, వాటిని రూ.25కు పెంచాలని, కోడిగుడ్లు, రాగిజావ, అల్పాహారానికి సంబంధించి ఐదు నెలలుగా బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఈ సమస్యలపై త్వరలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి ఆయన దృష్టికి తీసుకువెళతామన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యవర్గ సభ్యులు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. కె.వనజ అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ వనజ మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష, అస్తిత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజాకవి కాళోజీ అని, ఆయన యాదిలో తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం నిజంగా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యు ఏసి కో ఆర్డినేటర్ పి అనూరాధ, అధ్యాపకులు డా. విద్యా ప్రవీణ, డా.మధు, డా సుస్మిత, డా.సునీత, అంజని, వెంకటేశ్వరరావు, ఏఓ శివ జ్యోతి, అధ్యాపకేతర బృందం సైదులు, చక్రవర్తి, కార్తీక్, శశికళ, సరస్వతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** సీఎం రిలీఫ్ పండు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లబ్దిదారులకు పంపిణీ చేశారు. మంగళవారం మండల పరిధిలోని పోకలగూడెం, రవికంపాడు, గ్రామ పంచాయతీల్లో ఉన్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. గ్రామాల్లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఓదార్చారు. అనంతరం భారీ వర్షాల కారణంగా నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షపు నీరు నిల్వ లేకుండా బయటికి వెళ్లేలా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాలు తగ్గగానే బ్లీచింగ్, శానిటేషన్, పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో కళోజి జయంతి వేడుకలు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** మండల కేంద్రం అశ్వారావుపేటలో గల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో సోమవారం శ్రీ కాళోజి జన్మదిన వేడుకలు సందర్భంగా తెలంగాణ మాతృ భాషా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అదేవిధంగా విద్యార్థులు అందరూ సమావేశమై కాళోజి చిత్రపటానికి పూలమాలను అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ కాళోజి జీవితం గురించి అమూల్యమైన సందేశాన్ని పిజిటి తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రమాదేవి మేడం పిల్లలకు వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు సంగీత మాట్డాతుఊ కాళోజి జీవితం, ఆయన జీవన సరళి విద్యార్థులందరికీ మార్గదర్శకత్వంగా స్ఫూర్తిదాయకంగా ఉండాలని, మహనీయుల ఆశయ సాధన, అడుగు జాడల్లో నడవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి భాస్కర్ నాయక్ అన్నారు. సోమవారం బూర్గంపాడు మండల కేంద్రంలో మోరంపల్లిబంజర్ పీహెచ్సీ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రంలో పీహెచ్సీ వైద్యురాలు లక్ష్మిసాహితీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యశిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జ్వరాలతో బాధపడుతున్న వారితో మాట్లాడి ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలే సమయం కావడంతో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో ఆరోగ్యశిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యురాలికి సూచించారు. గ్రామాల్లో 15 రోజుల ఒకసారి బ్లీచింగ్ చల్లించాలని కార్యదర్శి సమ్మయ్యకు సూచించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్ ,యాంటీ లార్వా ఆపరేషన్ చేయాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో పాయం శ్రీను, ఎసూవో జీతు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహిత్య శిఖరం... కాళోజి నారాయణరావు

### కాళోజి జయంతి వేడుకల్లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.చిన్నప్పయ్య



**ఇల్లందు సూర్య (మేజర్న్యూస్) -** నిజాం నవాబు కాలం నుంచి మొదలుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత అస్తిత్వం, ప్రజల హక్కుల కోసం న్యాయపోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు అని ఇల్లందు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య అన్నారు. డిగ్రీ కళాశాలలో జరిగిన కాళోజి నారాయణరావు జయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. తెలంగాణ ప్రాంత భాష వ్యాస కోసం జరుగుతున్న అన్యాయాలపై అలుపెరగని పోరాటాలు చేసిన సాహిత్య శిఖరం కాళోజీ అని ఈ సందర్భంగా ఆయన సేవలను చిన్నపయ్య కొనియాడారు. ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు శాఖ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై చిన్నప్పయ్య కాలేజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, టీ.ప్రభాకర్రావు, డాక్టర్ బి.శ్రీదేవి, డాక్టర్ బి.నాగేశ్వరావు, పి.కృష్ణవేణి, డాక్టర్ ఎం.వెంకటేశ్వర్రావు డాక్టర్ రాకేశ్, శ్రీరామ, జి.శేఖర్, టి.రాజు, బి.సరిత, టి.సురేంద్రకుమార్, డి.వెంకటేశ్వర్లు, టి.శ్రీకాంత్ పి.లక్ష్మణరావు, వై.సుజాత, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు పోషకవిలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి : సీడీపీవో ప్రమీల



**బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్)** - గర్భిణులు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సీడీపీవో ప్రమీల అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపాడు-4 అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషక విలువలు, అనిమీయా వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పండ్లు, క్యారెట్, బీట్రూట్ వంటి ఆహారపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అనంతరం కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషకాహార ఎగ్జిబిషన్ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సక్కుబాయి, అంగన్వాడీలు ఎల్.పద్మ, సుమిత్ర, విజయలక్ష్మి, నాగమల్లేశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో సోమవారం ప్రజాకవి, పద్మ విభూషణ్ గ్రహీత కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఎర్రగుంట పిహెచ్సిలో తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజి చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ ప్రాంతంలోని ఎంతోమంది కవులకు స్ఫూర్తినిచ్చిన దర్శినికుడు అని, తెలంగాణ భాష పరిరక్షణకు కృషి చేయడంతో పాటు ప్రజల్లో ఉద్యమ చైతన్య నింపిన మహనీయుడని అభివర్ణించారు ఆయనకు భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ తో సన్మానించడం మన అందరి గర్వకారణం అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలోజి నారాయణ, తెలంగాణ భాష పై వ్యాసరచన పోటీలు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పల కార్యాలయాల సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) -** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య టేకులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్, శివ, ఈది గణేష్, బోడ మంజీలాల్ నాయక్, బోడ సరిత, మోకాళ్ళ పోషాలు, గడ్డం మధు రెడ్డి, లక్కినేని శ్యామ్, మూడు సంజయ్, రవి, బండ్ల రజిని, శ్రీనివాస్, అశోక్, చందర్ సింగ్, లక్ష్మయ్య, నరసయ్య, హరి నాయక్ , రాంజీ నాయక్ , సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ 111వ జయంతి

### నివాళులర్పించిన గురుకులం ప్రిన్సిపాల్

**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) -** కాళోజీ నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మిట్ట గూడెం గురుకులం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వప్న అశోక్. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. కాళోజి పలుకులు ఒక్క సిరా చొక్కా లక్ష మెదళ్లకు కదిలికని చాటిచెప్పిన గొప్ప యోధుడు ఆయన అక్షరం యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పిన ఒక యోధుడు కాళోజి నారాయణ ఆమె అన్నారు. అదేవిధంగా తెలంగాణ జీవిత చలనశైలి పుట్టక చావులే కాకుండా బతుకంతా తెలంగాణ కొరకు పాటుపడిన మహనీయుడు అని, నిజాం దమన నీతికి నిరంకుశత్వానికి అరాచక పాలనకు వ్యతిరేకంగా అతను తన కలంను ఎత్తాడన్నారు. కాళోజి నారాయణరావు స్వతంత్ర పోరాటాలను తెలంగాణ అస్తిత్వాన్నికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఆయన తెలంగాణ ప్రాంతం ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు అనే ఆశయాన్ని తెలియపరుస్తూ పుస్తకము యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కలం అక్షరం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు అందించి అక్షరం ఔన్నత్యాన్ని చాటి చెప్పారని అన్నారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బతకాలని చాటిన మానవత వాది ఆయనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తన వంతు కృషి చేశారన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తుల ఆశయాల సాధనకు ప్రతిఒక్కరు కంకణ బద్ధులు కావాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకేతర, మరియు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### వర్షాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

### పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం అని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సోమవారం పినపాక మండల పరిధిలోని చింతల బయ్యారం, రావిగూడెం గ్రామాలలో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశారు. జ్వర లక్షణాలు ఉన్న వారిని పరీక్షించి రక్త నమూనాలను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల, పరిశుభ్రత లోపం వల్ల నీరు నిలిచి అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అప్పుడప్పుడు ప్రాణాంతకమైన వ్యాధులు కూడా వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అందుకే వర్షాకాలంలో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, దోమల వల్ల మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి జబ్బులు ఎక్కువగా వస్తాయని వీటి బారిన పడకుండా చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆహార విషయంలో జాగ ప్రతిరోజు మరిగించి చల్లార్చిన నీళ్లు తాగటం, తాజా ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# ఉత్తమ జిల్లాస్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భూక్య రమేష్

### ఘనంగా సన్మానించిన పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -** మండల పరిధిలోని దంతెలబోరా ఎస్సీ కాలనీ ప్రాథమిక కొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య రమేష్‌కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ఎంపికై, ఈ నెల 5న జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రమేష్‌ని మాజీ సర్పంచ్, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ శుభాకాంక్షలు తెలియపరచి, శాలువతో ఘనంగా సన్మానించినారు. అనంతరం గద్దల రమేష్ మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రమేష్‌కి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డురావడం సంతోషకరమన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ స్కూల్ దీటుగా విద్య బోధనలో విద్యార్థులను అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లక్ష్మణ్, లక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్, లక్ష్మీదేవి, మాజీ విద్య కమిటీ చైర్మన్, సిద్దెల ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ బర్ల శంకర్, మాజీ ఉపసర్పంచ్ వెంకట నరసమ్మ, ఆశ వర్కర్, సుజాత, వార్డు సభ్యులు లక్ష్మి, పంచాయతీ సిబ్బంది, పూర్ణ, భాస్కర్, కృష్ణవేణి, గ్రామ పెద్దలు, చిన్న ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాతండాలో పోషక ఆహార అవగాహనా కార్యక్రమం



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** జాతీయ పోషణ మాసం సందర్భంగా ఈ నెల 1 నుండి 30వ తేదీ వరకు జరిగే పోషక ఆహార అవగాహన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి గొల్లపల్లి గ్రామపంచాయతీలోని ధర్మాతండా అంగన్వాడీ కేంద్రంలో అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిలోని పిల్లలు, బాలికలు మహిళల్లో లోప పోషణలేని మంచి ఆరోగ్యాన్ని అందించడానికి తినే ఆహారంలో ఐరన్, పొటాషియం, సోడియం ఉండేలా చూసుకోవాలని, శుద్ధమైన త్రాగునీరు వాడాలని, మహిళల్లో యుక్త వయస్సులో పోషణ లోపిస్తే జరిగే నష్టాలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రోజ, ఆశ కార్యకర్త లక్ష్మీ, లక్ పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

### ఎన్నికల మేనిఫెస్టో హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి - విజయలక్ష్మి



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన రూ.10వేల వేతన హామీని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై పనులు ముగించుకున్న అనంతరం ఏంఈఓలకు డిమాండ్ల వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయి అధికారం చేపట్టి తొమ్మిదినెలకు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.10వేల గౌరవ వేతనం అమలుచేయడం లేదన్నారు. పాఠశాలల్లో వంటా వార్పు పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించి కార్మికులకు అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందని, ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, బకాయి బిల్లులు తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వప్న, అరుణ, రమణ, శ్రీలత, కవిత, దేవి, మాడిశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మావో ఆలోచన విధానాన్ని దృఢంగా ముందుకు తీసుకువెళ్దాం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మావో ఆలోచన విధానాన్ని దృఢంగా ముందుకు తీసుకువెళ్దామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ టేకులపల్లి మండల కార్యదర్శి భూక్య హర్జ్య అన్నారు. పీడిత ప్రజల రాజ్య స్థాపనే ధేయంగా పోరాడి చైనాలో సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేసిన జనచైన నేత చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ మావోకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నోమల భానుచందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి హర్జ్య మాట్లాడారు. వ్యవసాయక దేశమైన చైనాలో విప్లవపార్టీ నాయకత్వంలో ప్రజాయుద్ధపంథా ద్వారా సోషలిస్టు రాజ్యాన్ని 1949 లో మావో సాధించారన్నారు. భారతదేశం కన్నా రెండు సంవత్సరాల వెనుక విప్లవాన్ని సాధించినప్పటికీ చైనా నేడు ప్రపంచంలో అగ్రదేశంగా అభి వృద్ధి చెందిన దేశంగా నిలిచింద న్నారు. మావో చూపిన విప్లవబాట వెనకబడిన దేశాలన్నింటికీ ఆదర్శంగా అనుచరనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నోముల భానుచందర్ ,తోటకూరి సతీష్, వీర్య, బాదవత్ ఈరియా, ధరావత్ బిక్ష, శంకర్, మంచ, బోడ లింబ,శంకర్, భీముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవలాల్ సేన10వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### గిరిజన హక్కుల సాధనె సేవాలాల్ సేన లక్ష్యంగా పనిచేస్తా ...

### సేవాలాల్ రైతు సేన జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని ఉలవనూరు, లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీలో సేవలాల్ సేన ఆవిర్భావ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బద్రు నాయక్ మాట్లాడుతూ గిరిజన హక్కుల సాధన లక్ష్యం సేవాలాల్ సేన పనిచేస్తుందన్నారు. 10 శాతం రిజర్వేషన్ సాధించిన విషయం గుర్తు చేశారు. 500 జనాభా గల తండాలను గ్రామపంచాయతీలను చేయడంలో సేవాలాల్ సేన సాధించడం జరిగిందన్నారు. పోడు గిరిజన గొడు పాదయాత్రతో భాగంగా పోడు భూముల పట్టాలు సాధించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రెవెన్యూ గ్రామపంచాయతీలు గుర్తించాలని, రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పూడు భూముల పట్టాలు కొన్ని మిగిలి ఉన్నాయని వాటిని కూడా షరతులు లేకుండా పట్టాలు ఇవ్వాలని అన్నారు. పాల్వంచ మండలం కేటీపీఎస్ ఎఫక్టెడ్ విలేజ్ లో బాధిత ఈటీడీఏ విలేజ్ ట్రైబల్ డెవలప్మెంట్ కమిటీ ద్వారా ఎస్ బూడిద టెండర్లు గిరిజన సొసైటీకి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బోడ భాస్కర్, లక్ష్మీదేవి పల్లి మాజీ సర్పంచ్ బిక్షం నాయక్, పాల్వంచ రైతు సేన మండల కన్వీనర్ కబీర్ నాయక్, సురేష్, గ్రామ పెద్దలు గుగులోతు బదియా నాయక్, నున త్ రాందాస్ నాయక్, శంకర్ జగ్గ, తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కట్టం సాయి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

### మంత్రి సీతక్క కుమారుడు సూర్య



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** కట్టం సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మంత్రి సీతక్క కుమారుడు సూర్య అన్నారు. సోమవారం పినపాక మండలం జానంపేట గ్రామంలో నిర్వహించిన దశదినకర్మలకు ఆయన హాజరయ్యారు. మంత్రి సీతక్క సైతం కుటుంబ సభ్యులను చరవాణి ద్వారా పరామర్శించారు. కట్టం సాయి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కట్టం సాయి కుటుంబ సభ్యులకు పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీలు రూ 30 వేల ఆర్థిక సహాయంను మంత్రి సీతక్క కుమారుడు సూర్య చేతుల మీదుగా అందజేశారు. కట్టం సాయి చిత్రపటానికి పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, పినపాక మండలం ఎంపీడీవో రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. జానంపేట గ్రామపంచాయతీకి సర్పంచ్ గా ఎదుగుతాడు అనుకున్న సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమైన విషయం అన్నారు.

# తెలంగాణ వైతాళికుడు కాళోజి

### గ్రంథపాలకురాలు జి మణిమృధుల

### ఘనంగా కాళోజి 110వ జయంతి



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** చావు, పుట్టుకలు కాకుండా బ్రతుకునంతా తెలంగాణాకు ధారపోసిన వైతాళికుడు కాళోజి అని గ్రంధపాలకురాలు జి మణిమృధుల అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ ఆవరణలో కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాళోజీ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకవడం ఆనందంగా ఉందన్నారు. కాళోజీ తెలంగాణ ఉద్యమాల ప్రతిధ్వని, రాజీకయ, సాంఘీక చైతన్యాల సమాహారం అని అన్నారు. నిజాం ధమననీతిని, నిరంకుశత్వాన్ని, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలాన్ని ఎత్తారని చెప్పారు. ఆయన రచనలు ప్రజలను చైతన్య పరిచాయని, అన్యాయాలు, అక్రమాలకు ఎదురుతిరిగే బాటను నేర్పించాయని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, తెలంగాణ ఉద్యమ కారునిగా జాతికి ఎనలేని సేవలు చేశారని చెప్పారు. కాళోజి రచనలకు 1992లో దేశ రెండవ అత్యున్నత పౌరపురస్కారం పద్మవిభూషణ్ దక్కిందని తెలిపారు. ఆయన పేరిట వరంగల్లో ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని, హన్మకొండలో కళాక్షేత్రాన్ని నిర్మించారని అన్నారు. కాళోజీ చూపిన మార్గాన నడుచుకోవడమే. ఆయనకిచ్చే నిజమైన నివాళి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రస్తుత వర్షాకాల సీజన్లో వస్తున్న విష జ్వరాల నుండి ఏజెన్సీ ప్రజలను కాపాడటానికి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన టౌన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాల కొరత డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని ఓవైపు జ్వరం ఇతర అనారోగ్య కారణాలతో ప్రజలు హాస్పిటల్‌కి వస్తే మెరుగైన వైద్య సదుపాయం లేక ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లడం లేదా ఆర్థిక స్తోమత లేక ఖమ్మం వరంగల్ లాంటి సుదూర ప్రాంతాలకు ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్య సదుపాయం కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో సౌకర్యాల కొరతను అదునుగా భావించి ప్రైవేట్ హాస్పిటల్స్ కూడా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని దీనివలన ప్రజలపై ఆర్థిక భారం ఎక్కువ అవుతుందని ఆరోగ్యం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందుకని ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా కేంద్రంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ సమస్యలు పరిష్కరించి డాక్టర్ల కొరత డ్రైనేజీ మంచినీరు టాయిలెట్లు ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా వంటి జ్వరాలు వస్తున్నాయని ఈ జ్వరాలకు సంబంధించిన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రులు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే వార్డుల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక సదుపాయాలు కల్పన కొరకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో టౌన్ కార్యదర్శి లిక్కీ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కమిటీ సభ్యులు డి.వీరన్న, సందకూరి లక్ష్మి, జునుమాల నగేష్, నందిపాటి రమేష్, ఆవుల శ్రీరాములు, ఆలేటి శ్రీను, ప్రమోద్, వందన, శివ, నాగకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మహిళలకు ప్రత్యేక రెస్ట్ షెల్టర్‌లు ఏర్పాటు చేయాలి

### మేరికుమారికి వినతపత్రాన్ని అందించిన టీబిజికెయస్ నాయకులు



**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) –** మణుగూరు ఏరియాలోని గనులు డిపార్టుమెంట్లలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళామణులకు ప్రత్యేక రెస్ట్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలని టీబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి కోరారు. ఈ మేరకు మహిళామణులకు ప్రత్యేకరెస్ట్ షెల్టర్లు లేక ఇబ్బందులు పడుతున్నారని టాయిలెట్స్ నిర్మాణం కోసం యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని, మహిళ అంతర్గత ఫిర్యాదుల కమిటి ప్రెసిడెంట్ మేరికుమారికి నాగెల్లి వినతి పత్రాన్ని అందించారు. అంతరిక్షం, సముద్ర గర్భం ఇలా ప్రవేశించిన రంగం ఏదైనా అందులో తమ ముద్ర వేసుకుంటున్న మహిళలు మేధోపరమైన ఉద్యోగమే కాదు, శారిరక శ్రమతో కూడిన పనులలో కూడా సత్తా చాటుతు సంస్థ ప్రగతి కోసం నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. మహిళలకు గనులు డిపార్ట్‌మెంట్‌లలో మౌలిక వసతుల కల్పించాలని కోరారు. బిటెక్, యంటెక్, యంబిఏ లాంటి ఉన్నతమైన చదువులు చదివి సింగరేణి సంస్థ పురోభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం అవుతామని కటోర శ్రమకు కూడా వెనకాడకుండా ముందుకు వచ్చిన మహిళలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన భాధ్యత యాజమాన్యంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్‌కుమార్, మునిగేల నాగేశ్వరరావు, పడ్డం శ్రీనివాస్, గుగులోత్ రమేష్, మహిళా నాయకురాలు మచ్చ సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక వర్గానికి విముక్తి బాట చూపిన మావో విధానం– బానోతు ఊక్ల



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ కార్మిక వర్గానికి విముక్తి మార్గాన్ని చూపించిన నేత మావో అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్ల అన్నారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు మావో జెడాంగ్ 48వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఇల్లందు పట్టణంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మావో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఊక్లా మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గానికి విముక్తి మార్గాన్ని చూపించిన మావో జెడాంగ్ కమ్యూనిజం వెలుగులో చైనా దేశ స్థితిగతులు, పరిస్థితులను సరైన అంచనా వేస్తూ రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని విముక్తి మార్గం వైపు నడిపి చైనా దేశంలో కార్మిక, కర్షక రాజ్య స్థాపన చేసిన మావో ప్రపంచ దేశాల విప్లవాల స్ఫూర్తిదాయకమనిఅన్నారు. నేడు మన దేశంలో జరుగుతున్న భూమి, భుక్తి, విముక్తి కొరకు ప్రతిఘటన పోరాటాలు మావో ఆలోచన విధానం వెలుగులోనే సాగుతున్నాయని దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవకారుల పట్ల ఒకే దృష్టి కోణంతో, ఒకే విధానంతో ఉంటూ తీవ్ర నిర్బంధాన్ని పెంచుతూ ఇక్కడ ఉన్న సహజ సంపదను బహుళ జాతి కంపెనీలకు పెట్టుబడిదారులకు దోచిపెట్టా లని చూస్తున్నారని, వారికి పాద సేవకులుగా దేశ పాలకులు మారారనిఅన్నారు. పెట్టుబడిదారుల వ్యవస్థ ని కూల్చి కార్మిక రాజ్యం తేవడమే మావోకు ఘన నివాళి అని మావో స్ఫూర్తితో సాగుతున్న ప్రతిఘటన పోరాటాలను ఉధృతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బాణోత్ రాంసింగ్, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఎ సాంబ, జిల్లా కోశాధికారి జె గణేష్, నాయకులు భూక్య శివ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి జి.భానుమతి



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో ఈనెల 28వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ చేసుకోవచ్చని అన్నారు. దీనిలో యాక్సిడెంట్, సివిల్,చీటింగ్, చిట్ ఫండ్, భూతగాదాలుకు సంబంధించిన కేసులు పరిష్కరించుకోవచ్చునన్నారు. అదేవిధంగా వివాహ బంధానికి సంబంధించిన, చిన్నచిన్న దొంగతనం,ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్,కుటుంబ తగాదాలు, బ్యాంకు,టెలిఫోన్, కొట్టుకున్నసైబర్ క్రైమ్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కోర్టు చుట్టు కక్షిదారులు తిరుగుతు సమయాన్ని వృథా చేసుకోవద్దనే ఉద్దేశంతో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. వివిధ కేసులు త్వరగా పరిష్కరించుకు నేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలి పారు. సత్వర న్యాయం అందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కేసుల సత్వర పరిష్కారానికి వేదికగా మారుతున్నదన్నారు.

# నరసింహారావుపార్థివ దేహాన్ని నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంపరిధిలో ముద్దులగూడెం గ్రామానికి చెందిన కలబోయిన నరసింహారావుగత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందినారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వరు ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన 10వ ఆవిర్భవ దినోత్సవం

### జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబునాయక్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధరావత్ సురేష్‌నాయక్ కలెక్టర్ కార్యాలయం ప్రక్కన ఆవిర్భవ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సెంట్రల్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్చంద్ నాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ గార్లు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున సేవాలాల్ సేన సైనికులు ఎడతెరపనీ వర్షాన్ని లెక్కచేయకుండా జెండా ఆవిష్కరణ చేయడం సేవాలాల్ సేనఐక్యతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన నాయకులు, ధర్మజాగరణ సేన రాష్ట్ర ఇంచార్జ్ వాంకుడోత్ హత్తి రామ్‌నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ శ్రీనునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవిరాథోడ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్, ధర్మ జాగరణ సేన ఉపాధ్యక్షులు రాంచందర్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల మంగీలాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్‌నాయక్, జిల్లా అధికార ప్రతినిధి నాగరాజునాయక్, ఉపాధ్యక్షులు రమేష్‌నాయక్, గణేష్‌నాయక్, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.ద

# గిరిజనుల సమస్యల సాధనే సేవాలాల్ సేన ప్రధాన లక్ష్యం

### మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు




**ఇల్లందురూరల్,మేజర్ (న్యూస్‌సూర్య)–** గిరిజనుల సమస్యల సాధనే సేవాలాల్ సేన ప్రధాన లక్ష్యమని మండల ప్రధాన కార్యదర్శి ఆంగోత్ ఆంజనేయులు,మండల యువజన అధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండలపరిధిలోని ఉమ్మడి చల్లాసముద్రంలో సేవాలాల్ సేన 10 వ ఆవిర్భావ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతి కోసం పోరాటాలు చేస్తూ అనేక విజయాలను సంజీవ నాయక్ కృషి పట్టుదలతో సాధించుకోవడం జరిగిందన్నారు. జాతిని ఏకతాటిపై తెచ్చి హక్కులు, చట్టాలను కాపాడుతామని, గిరిజన జాతి మహిళలకు రక్షణను కల్పించడంలో సంఘం ప్రధాన భూమిక పోషిస్తుందని తెలియజేసారు. డిఏస్సీ 2012, ఐటీడీఏ లో ఏజెన్సీ డిఎస్సి ఉద్యోగాలు ఇప్పించడం, ముంపు మండల అన్ని శాఖల ఉద్యోగులు కేటాయింపులలో సేవాలాల్ సేన కృషి చేసిందన్నారు.